

**Author Of Highest Number Of Novels In Telugu**

# సూర్యదేవర రామ్ మోహన రావు



# ముక్తేశ్వరి పునరాగమనం

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి
100వ నవలకు చేరువవుతున్న మీ అభిమాన రచయిత

The number one best selling Authour

## సూర్యదేవర రామ్‌మోహన రావు

# ముక్తేశ్వరి పునరాగమనం

**website: www.suryadevaranovelist.com**
**website: www. suryadevararammohanrao.com**

**Ph : 2438659**

**సత్యవాణి పబ్లికేషన్స్**

**మాచవరం, విజయవాడ - 520 004**

**MUKTESWARI PUNARAGAMANAM**
**(Serialised in 'Swathi' Weekly )**
Writen By :
**SURYADEVARA RAMMOHAN RAO**
**Venkata Anantha sai house,**
**Plot No. 63, Road No.71,**
**Navanirman Colony, Jublee Hills,**
**HYDERABAD - 500 033.**

**E mail: suryadevaranovelist@gmail.com**
**website: www. suryadevaranovelist.com**
Published by :
**SATYAVANI PUBLICATIONS**
Machavaram, Vijayawada - 520 004
Ph : 0866 - 2438659

**Edition : 2012**

**Price : Rs. 150-00**

D.T.P. **: P. SUDHA RANI**
Cover Design : **DURGA RAO**

Printers :
**SRI CHAITANYA OFFSET PRINTERS**
Vijayawada - 2

# అంకితం



దేవ వైద్యమే - ఆయుర్వేదం. ప్రపంచ దేశాల్లోని ఏ వైద్యమైనా మన ఆయుర్వేదం నుంచి ఉద్భవించినదేనని మనం గర్వంగా చెప్పుకోగలం. అంత పవిత్రమైన వైద్యం మన ఆయుర్వేదం. దేవ వైద్యమైన ఆయుర్వేదం మీద నవల రాయగలనని, రాస్తాననీ నేనేనాడు వూహించనైనా లేదు. అంతా ఈశ్వరేచ్ఛ... శివుడి ఆజ్ఞ లేనిదే చీమల్లాంటి అక్షరాలు ఏ రచయిత కలం నుంచైనా బయటకు రావు.

ఈ నవలని రాయటానికి ప్రేరణ అపర ధన్వంతరీ సమానులు శ్రీ పిళ్ళా గోవిందపాత్రుడుగారికి, శ్రీమతి మహాలక్ష్మమ్మగారికి ఈ నవలను అంకితం చేసుకుంటున్నాను.

**-సూర్యదేవర రామ్మోహనరావు**

## అభిమాన తెలుగు పాఠకులకో శుభవార్త

ఒక తెలుగు నవల అంతర్జాతీయ స్థాయికి వెళ్ళటం అపూర్వం – అద్భుతం.

మీ అభిమాన రచయిత సూర్యదేవర రామ్మోహనరావు నవలలు అతిత్వరలోనే ఆంగ్లంలోకి అనువదింపబడి అమెరికాలో విడుదలయి, అంతర్జాతీయ నవలా వేదికమీద చోటు సంపాదించుకోబోతున్న శుభసందర్భంలో రచయితకు మా హృదయపూర్వక అభినందనలు.

**సత్యవాణి పబ్లికేషన్స్.**

**మాచవరం : విజయవాడ –4**

# ముక్తేశ్వరి పునరాగమనం

**పునర్జన్మ రూపంలో ఆత్మ బ్రతికివున్నప్పుడు, ఆత్మకు ఆవాహన కేంద్రమయిన శరీరం ఎందుకు ఛిద్రమవుతోంది...? ఆత్మ తిరిగి తన పాత శరీరంలోకే చేరుకోవాలనుకుంటే... ఏం జరుగుతుంది? అప్పటివరకు ఆ శరీరం నాశనమయిపోకుండా వుండాలి... అది ఎలా?**

❖ ❖ ❖

మనోనైర్మల్యం గలవారు తమ మనసున ఏ రంగాన్ని కోరుకుంటారో, మరియు వారు ఎటువంటి సాధన సంపత్తిని ఆశిస్తారో... ఆ రంగాన్ని మరియు ఆ సాధన సంపత్తిని, వారు తమదిగా చేసుకుంటారు. అందుకే సకల శుభాలు అర్థించేవారు ఆత్మజ్ఞానిని నిండుమనసుతో పూజించాలి.

❖ ❖ ❖

విశాల విశ్వం... అసాంతం చిక్కటి చీకటి... ఓ గుండుసూది మొనంత కాంతిబిందువు... శరవేగంతో తెల్సుకున్న లక్ష్యంతో అనంత విశ్వాన్ని శోధించుకుంటూ, ఛేదించుకొంటూ ముందుకు పోతోంది... ప్రయాణం పెరిగినకొద్దీ అలసిపోవలసిన ఆ కాంతిబిందువు మరింతగా చైతన్యవంతమవుతోంది...

మరింత శక్తిని ప్రోది చేసుకుంటూ అమితమైన వేగంతో ముందుకు దూసుకుపోతోంది... ఆ కాంతిబిందువు చుట్టూ అనంతమైన శూన్యం... అక్కడెవరూ లేరు... ఏదీ లేదు... ఎంత వేగంతో... మరెంత దూరం ఈ ప్రయాణం చేయాలి...?

ఎప్పుడు తనకు తన ఆత్మదర్శనం కలుగుతుంది? కాంతిబిందువు హృదయకుహరంలో నిర్వేదం...

నిర్వేదం నిశ్చలస్థితికి దారితీయగా...

ఓ చోట శూన్యంలోనే ఏ ఆధారం లేకుండా నిలిచిపోయిన కాంతి బిందువు...

ఒక్కసారి ఆదిపరాశక్తిని అనంతమైన ఆత్మశక్తితో, అపరిమితి భక్తితో ప్రార్థించింది... వేడుకుంది. అమ్మా... జగజ్జనని... ఆదిపరాశక్తి– జనన, జీవన, మృత్యువులకు అధిపతిరాలివైన నువ్వు... నన్ను నిర్లక్ష్యం చేస్తున్నావు తల్లి...

నేను కోరుకునేది ఒకటే... నన్ను నా ఆత్మలోకంలోకి పంపించు. నా ఆత్మను నేను దర్శించుకోవాలి. నా హృదయకుహరంలో గుహ్యంగా వున్న నా ఆత్మకోసం నేను అన్వేషిస్తున్నాను. మానవ ప్రపంచంమీద మక్కువ తీరని నేను ఒక్కసారి నా ఆత్మను దర్శించుకొని, తిరిగి ప్రాపంచిక జీవితంలోకి ప్రవేశిస్తాను... ఆధ్యాత్మిక జీవనాన్ని విడనాడనని మాట ఇస్తూ...

ఆ కాంతిబిందువు తపస్సుకి సాంద్రత తోడయినకొద్దీ, ఒకటి రెండుగా తన భౌతిక స్వరూపాన్ని పెంచుకుంటూ పోతోంది...

కంటికే కనిపించని కాంతిబిందువు పెరిగి పెరిగి పెద్దదై జ్వాలగా ఎదిగి పోతోంది. తపశ్శక్తితో... కాంతిబిందువులోని చంచలత్వం పోయి, తపస్సు యందు స్థిరత్వం చోటుచేసుకుంది.

శక్తి అంతర్ముఖమై, జాగృతమై విషయ వికారాలు నశించిపోవటంతో ఆత్మజ్యోతి కనిపించటం ప్రారంభమైంది. జ్ఞానదర్శనం కలుగుతోంది క్రమంగా...

సరిగ్గా అదే సమయంలో ఎక్కడో... ఎప్పటినుండో పారమార్థిక నిశీథితో, నిశ్శబ్దాన్ని మోస్తున్న ఓ కొండగుహలో, గాఢ సుషుప్తిలో వున్న ఓ పరమయోగి యోగముద్రలోంచి నెమ్మదిగా కదిలిన భావన...

నిద్రపోతున్న అడవిలో, నిశ్శబ్దంలో కూరుకుపోయి వున్న పర్వ తాంతర్భాగాల్లో... నిశ్శబ్ద ప్రకృతి కడుపులో... ఎక్కడో ఏదో కదలిక... ఆధ్యాత్మిక పొరల్లో అప్రయత్నంగా చోటుచేసుకున్న కదలిక అది... ఆ కదలిక లోంచి ఓ కాంతిపుంజం... అనంతమైన చీకటి నిశీథిని చీల్చుకొని నిశ్చల

స్థితిలో ఏకోన్ముఖమయి జగన్మాతలో లయమయిపోయేందుకు ప్రయత్నిస్తున్న ఆ కాంతిబిందువుని మృదువుగా, ఆప్యాయంగా స్పృజించింది... కన్నతల్లిలా...

ఆ వెంటనే రహదారి వేసినట్లుగా కోట్ల యోజనాల దూరం సన్నటి కాంతిరేఖ, దారి చూపుతున్నట్లుగా పరుచుకుంది.

మరుక్షణమే కాంతిబిందువులోకి అఖండమయిన దివ్యశక్తి చొరబడింది... ఆ వెంటనే ఆ కాంతిబిందువులోని మూలాధార కేంద్రాలు చైతన్యం పొందాయి. తదనంతరం కాంతిబిందువు జాగృతమయిపోయింది.

జగన్మాతకు కృతజ్ఞతలు తెలుపుకొని కొండగుహకేసి ప్రయాణం సాగించింది. ఎన్ని లక్షల యోజనాల దూరమో... కనురెప్పపాటు కాలంలో అధిగమించి, కొండగుహముందు నిలిచిందా కాంతిబిందువు...

"ఏమిటి తల్లీ... ఏమి కావాలి నీకు...? సృష్టి, స్థితి, లయలతో మునిగిపోయిన జగజ్జననిని ఎందుకు నీ తపశ్శక్తితో కదిలించే ప్రయత్నం చేస్తున్నావ్...? మేము లేమా ఇక్కడ...? భౌతికం ఇక్కడే అయినా... పారమార్థిక అన్వేషణ అక్కడే కదా మాలాంటి యోగులకు... చెప్పు తల్లీ... నాకు చెప్పు... నా బిడ్డ మొర ఆలకించి, ఆశీర్వదించమని, సర్వశక్తులు ప్రసాదించమని ఆదిపరాశక్తి ఆజ్ఞ ఇచ్చారు... అందుకే కాంతిపుంజపు రహదారి మీదినుంచి నా కడకు చేర్చుకున్నాను...నీ మనస్సుని, ఇంద్రియాల్ని, బుద్ధిని షిర్డీసాయినందు నిలిపి, తపించిపోయిన నీకు తపస్సిద్ధి లభించింది.

నువ్వు గొప్ప సాధకురాలివమ్మా...

సాధకులకు వైరాగ్యం పెరిగేకొద్దీ, వారి చిత్తం జగత్తులోని విషయాలనుంచి, సుఖభోగాలనుంచి విముక్తం అవుతుంది. చివరకు చిత్తం, ఇంద్రియాలు, తపశ్శక్తి వలన బహిర్ముఖత వదిలి, అంతర్ముఖమై, జాగృతమైపోయి కార్యశీల దిశగా సాగిపోతాయి.

మేల్కొనే ఆ శక్తి మనసు, ఇంద్రియాల ఆధారంగా వాటికంటే వేరుగా వుంటూ పనిచేస్తుంటుంది. ఇది నీకు తెలియనిది కాదు. కేవలం సాధకులకు మాత్రమే ఇది తెలిసివస్తుంది. నీలో నిజంగా ఇప్పుడే తపస్సు ప్రారంభమైంది. జాగృతి పొందిన నీ శక్తి సంస్కారాల ఆధారంగా వాటిని క్రియలుగా పరిణమింప చేసుకుంటున్న గొప్పస్థితిలో ఇప్పుడు నీవున్నావు... అవునా...?"

గంభీరమైన... సృష్టినే శాసించే స్వరం... కొండగుహల్లోంచి బయటకు వినిపించింది. "పరమయోగులకు ప్రణామాలు... మీరు సెలవిచ్చినది నిజమే.

అయినా, ఓ పెద్దకోరిక, చిన్న మనసుతో అడుగుతున్నాను స్వామీ... నా ఆత్మను నేను దర్శించుకోవాలి...” మూసిననోటిలో కదలిన నాలిక సృష్టించిన నిశ్శబ్దం తిరిగి అలుముకొందక్కడ కొద్దిక్షణాలు. ఆపైన కొండగుహలోంచి పెద్ద నిట్టూర్పు వెలువడింది.

“ఒకటి తెలిస్తే ఆనందం. రెండు తెలిస్తే అంధకారం... ఒకటయితే ఏకోన్ముఖం, రెండయితే బహుముఖం... మొత్తం తెలుసుకుంటే మోక్షం... అయినా నీ కోర్కెను తీర్చకుండా ఆపే శక్తిని ఆ తల్లి నాకెందుకో ఇవ్వలేదు. అన్నీ తెలిసిన నీవు– తెలుసుకోగలిగిన నీవు– అమోఘమైన తపశ్శక్తితో ఓ స్థాయికి చేరుకున్న నీవు... తిరిగి–

భరిస్తాను కష్టాన్ని... సహిస్తాను నష్టాన్ని...

అనుభవిస్తాను ఆత్మ సంఘర్షణని... అనే ఆలోచన నీకు రావటం వింతగా వుంది... విధి వైపరీత్యం...

అపారమైన ఆధ్యాత్మిక చింతనతో... సకల చరాచర సృష్టిని విస్మరించి చేసిన నీ తపస్సు, నీలో జగన్మాత అంశను ప్రవేశపెట్టబడుతున్న ఆఖరిక్షణంలో పుట్టిన వింతైన కోరిక... ఈ చరాచర సృష్టిలో ఉత్తమమయినది మానవజన్మ. ఆ మానవజన్మ ద్వారానే దివ్యత్వం ఆవిష్కృతం కావాలి. అందుకు ఆ జగన్మాత అనుగ్రహం కావాలి...

శరీరం అశాశ్వతం. ఆత్మ శాశ్వతం... శాశ్వతమయిన ఆత్మనే శరీరంగా పొందగలిగినవారు అనశ్వరులు.

అనశ్వరులు మాత్రమే చతుర్దశ భువనాలలో, ఊర్ధ్వలోకంలో వుండే భూలోకం, భువర్లోకం, మహేంద్రలోకం, మహర్లోకం, జ్ఞానలోకం, తపోలోకం, సత్యలోకాలను– అధోలోకాలైన అతల, వితల, సుతల, తలాతల, రసాతల, మహాతల, పాతాళ లోకాలను దర్శించి రాగలరు... అలా నువ్వు దర్శించుకొని పరలోకాలతో నీకు ఆత్మసంబంధం ఏర్పడబోతున్న ఆఖరి ఘడియలో నీలో ఈ వింతకోరిక జనించటం అనూహ్యంగా వుంది తల్లీ...

యోగులకు దివ్యజ్ఞానంతోపాటు దివ్యశక్తులు స్వంతమవుతాయి... సిద్ధులు గుప్పెటలోకి చేరుకుంటాయి... దివ్యశక్తులు, సిద్ధులు నీకు స్వంతం కాబోతున్న శుభఘడియల్లో నీకు ఐహికంపై మనసు మారటం ఊహింపనలవి కాకుండా వుంది. ఊర్ధ్వ లోకాలకేసి ఎదుగుతున్న నీవు తిరిగి ప్రథమలోకమయిన భూలోకంపై మక్కువ పెంచుకోవటం ఏ పరిణామానికి దారితీస్తుందో...?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1326**

* * *

**Read other novels of Suryadevara Rammohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Suryadevara+Rammohana+Rao&id=409**